విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 17, మార్చి 2024

ఒకే సామాజిక వర్గానికి పెద్ద పీట..!

- సీఎం సొంత కులానికి ఒక్కటి మినహా ఎమ్మెల్యే టికెట్లన్నీ కేటాయింపు
- పెదవివిరుస్తున్న ఇతర సామాజికవర్గ నాయకులు
- 7 అసెంబ్లీ నియోజకవర్గాలో సింగనమల ఎస్సీ స్థానం..

పెద్దారెడ్డి తాడిపత్రి (రెడ్డి సామాజికవర్గం)
వీరాంజనేయులు శింగనమల (ఎస్సీ రిజర్వు)
మెట్టు గోవింద్ రెడ్డి రాయదుర్గం (రెడ్డి)
తలారి రంగయ్య కళ్యాణదుర్గం (బీసీ)
వెంకట్రామిరెడ్డి అనంతపురం (రెడ్డి సామాజికం)

వై.వెంకట్రామిరెడ్డి గుంతకల్లు (రెడ్డిసామాజికం)
వై.విశేశ్వరరెడ్డి ఉరవకొండ (రెడ్డిసామాజికం)
తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రాప్తాడు (రెడ్డిసామాజికం)
మాలగుండ్ల శంకర్ నారాయణ ఎంపీ అభ్యర్థి (బీసీ సామాజికం)

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం : నా బీసీ నా ఎస్టీ నా ఎస్సీ, నా మైనార్టీ అంటూ వేదికలపై ఊకదం పుడు ఉపన్యాసాలు ఇచ్చే ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అనంత పురం జిల్లాలో మాత్రం తన సొంత సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉం డగా ఇందులో ఒకటి ఎస్సీ నియోజక వర్గం. కళ్యా ణదుర్గం నియోజకవర్గంలో తలారి రం గయ్యకు మిన హాయిస్తే సింగనమల ఎస్సీ నియో జక వర్గంలో రామాం జనేయులు టికెట్ ఇచ్చారు.. మిగి లిన అన్ని చోట్లా రెడ్డి సామాజిక వర్గానికి కేటాయిస్తూ వైసీపీ నిర్ణయం తీసుకుంది.. అనంతపురంలో అనంత వెంక ట్రామిరెడ్డి, రాప్తాడులో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తాడి పత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి, గుంతకల్లులో వెంకట రామిరెడ్డి, ఉరవకొండ లో వై.విశ్వేశ్వర్‌రెడ్డి, రాయదుర్గంలో మెట్టు గోవింద రెడ్డిలకు ఎమ్మెల్యే అభ్యర్థులుగా టికెట్ ఇచ్చారు. ఎంపీ అభ్యర్థిగా కురుబ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్ నారాయణ ను అభ్యర్థిగా నిలబెట్టారు. మెజార్టీ స్థానాల్లో సీఎం సొంత కులానికి టిక్కెట్లు ఇవ్వడం పట్ల జిల్లా ప్రజలు మండిపడు తున్నారు. సామాజిక సమీకరణలు తమ పార్టీలోనే ఎక్కువగా ఉంటాయని చెప్పే వైసీపీ పెద్దలు ఆచరణలో మాత్రం చూపడం లేదని ఆరోపిస్తున్నారు. మెజార్టీ కలిగిన కులాలకు ఎందుకు సీట్లు ఇవ్వలేదని మండిపడుతున్నారు.

నేడు గ్రూప్ 1 పరీక్ష.. సర్వం సిద్ధం

-: ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

-: సందేహాలు ఉంటే కంట్రోల్ రూమ్‌కు సంప్రదించాలి

-: కలెక్టర్ ఎం.గౌతమి వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో–అనంతపురం: ఈనెల 17వ తేదీన నిర్వహించనున్న ఏపీపీఎస్సీ, గ్రూప్–1 సర్వీసెస్ స్క్రీనింగ్ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) పరీక్షల కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ ఎం.గౌతమి శనివారం ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరక, మధ్యాహ్నం 02:00 గంటల నుంచి 04:00 వరకు పరీక్షలు రెండు సెషన్‌లలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులకు అనుమతి లేదన్నారు. ఉదయం 09:00 గంటల నుంచి 09:30 గంటలలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్‌తో కలిపి 09:45 గంటల వరకు అనుమతించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 01:00 గంటల నుంచి 01:30 గంటలలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్‌తో కలిపి 01:45 గంటల వరకు అనుమతించనున్నట్లు తెలిపారు. గ్రూప్–1 పరీక్షల కోసం జిల్లాలో 33 వెన్యూ కేంద్రాలను ఏర్పాటు చేశామని, పరీక్షలకు 11,597 మంది అభ్యర్థులు హాజరుకానున్నారన్నారు. పరీక్షల కోసం 33 మంది లైజన్ ఆఫీసర్ల (సీనియర్ జిల్లా స్థాయి అధికారులు)ను నియమించామని చెప్పారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలు అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డ్, మొదలైనవి) తీసుకురావాలన్నారు. దివ్యాంగుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఏర్పాట్లు చేశామని తెలిపారు. వేసవి కావడంతో అభ్యర్థుల భద్రత కోసం అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందన్నారు. అభ్యర్థుల సౌలభ్యం కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నంబర్ : 08554–220009 అందు బాటులో ఉంటుందని, సందేహాలు ఉంటే సంప్రదించాలని కోరారు. పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు బయటకు వెళ్లేందుకు అనుమతి లేదని పేర్కొన్నారు. వేసవి దృష్ట్యా పట్టణంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రేపటి నుంచి పది పరీక్షలు

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: జిల్లాలో 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు మొత్తం 40,063 మంది హాజరు కానున్నారని, ఇందుకు 142 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు జరుగుతాయన్నారు. విద్యార్థులు ఉదయం 08.40 కల్లా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు మొబైల్ ఫోన్లు, వివిధమైన ఎలెక్ట్రానిక్ గాడ్జెట్లను అనుమతి లేదన్నారు. పరీక్షల నిర్వహణలో అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ప్రశ్నపత్రానికి ఒక క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలన్ని నో మొబైల్ జోన్లుగా ప్రకటించామన్నారు. పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వేసవి నేపథ్యంలో మంచినీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచ నున్నట్లు వెల్లడించారు. విద్యుత్ సరఫరాకు అంత రాయం లేకుండా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. గుర్తించిన రూట్లలో ప్రత్యేక ఉచిత బస్సులు నడవనున్నట్లు వెల్లడించారు. పరీక్షలను ఏడు ఫ్లయింగ్ స్క్వాడ్ల బృందాలు తనిఖీలు నిర్వహిస్తాయని, అనంతపురం నగరం లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9441575778,9440594773 నంబర్లతో కంట్రోల్ రూం ఉంటుందని వెల్లడించారు.

రూ. 83 లక్షల 311 సెల్‌ఫోన్లు అందజేత

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: జిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకు గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో జిల్లా పోలీసులు రాజీపడలేదు. అనంతపురం జిల్లా నుంచి 259, సత్య సాయి 31, కర్నూలు 10, కర్ణాటక 05, చిత్తూరు 03, తెలంగాణ 02, గుంటూరు జిల్లా నుండి 01 సెల్ ఫోన్ రికవరీ చేసి బాధితులకు ఎస్పీ చేతులమీదుగా శనివారం అందజేశారు. ఎస్పీ అన్బురాజన్ మాట్లా డుతూ అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనాలని, ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రదేశాల్లో మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఫోన్ చోరీకి గురైనా మిస్ అయినా చాట్‌బాట్‌లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సిఈఐ ఆర్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. సెల్‌ఫోన్ల రికవరీలో మంచి కృషి చేసిన పోలీసు అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: భారత కమ్యూనిస్ట్ పార్టీ మైనారిటీ వింగ్ ఇన్సాఫ్ నగర ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్ అమిత్ షాహ్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. శనివారం సిపిఐ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ మళ్లీ అధికారం లోకి వస్తే ముస్లిం మైనార్టీలకు ఉన్న 4 శాతం రిజర్వేషన్‌ను తీసివేస్తామని ప్రకటించటం దారుణమని చెప్పారు. ఇలాంటి విద్వేష పూరిత బీజేపీ పార్టీని దేశ ప్రజలు నమ్మరాదన్నారు. ఏ ప్రభుత్వమైనా, పేదరిక నిర్మూలన, మౌలిక సదుపాయాలు, యువతకు ఉద్యోగ అవకా శాలు, యూనివర్సిటీలు, ఆరోగ్యం, రైతులకు న్యాయం, విద్యా వ్యవస్థ ను పెంపొందించడం గురించి పాటుపడితే దేశం ఉన్నత స్థాయికి వెళు తుందన్నారు. ప్రపంచంలోనే మన భారత దేశం ఒక సూపర్ పవర్ అని కొనియాడుతున్న తరుణంలో అనవసర మతపరమైన నిర్ణయాలు దేశానికి ఎనలేని ముప్పు అన్నారు. ఎన్నికల్లో బీజేపీ పార్టీ తో పొత్తు పెట్టుకున్న పార్టీలకు ఓటు వేయరాదన్నారు. కోరారు. వైసీపీ కూడా బీజేపీ పార్టీకు పరోక్షంగా సమర్థించే పార్టీనే, ఎందుకంటే 2019లో సిఏఏ బిల్లుకు తమ ఆమోదం తెలిపిందన్నారు. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీలు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో గౌరవాధ్యక్షులు అల్లి పీర, అధ్యక్షులు చాంద్ బాషా, ఇన్సాఫ్ నగర ప్రధాన కార్యదర్శి ఖాజా హుస్సేన్, నాయకులు రజాక్, మున్నా, ఖాదర్ వలీ, దాదు,మొహిద్దిన్, హాజీవలీ పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో అపరిశుభ్రంగా నీటి ట్యాంకు

రోగాలతో దళితులు.. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం..

విశాలాంధ్ర–పామిడి: పామిడి పట్టణ పరిధిలోని 1వ వార్డుకు చెందిన పి.కొండాపురం ఎస్సీ కాలనీలో నీటి ట్యాంకు పాచి పట్టి, దుమ్ము దూలీ చేరుకుని అపరిశుభ్రంగా ఉండటంతో వాటిలోని నీరును తప్పని సరి పరిస్థితుల్లో వంట చేయడానికి త్రాగడంతో ఎస్సీ కాలనీ వాసులంతా రోగాలకు గురైనట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారానికి ఒకసారి ట్యాంకును శుభ్రం చేయాలని నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ట్యాంకు పై భాగాన గాలికి దుమ్ము దూలి పడడం కోతులు పక్షులు వాటిలో ఈదులాడటం, మల మూత్రవిశర్జన చేస్తున్నాయి. గత్యంతరం లేక కలుషితమైన ఆనీటినే దళితులు తాగడానికి, స్నానాలకు వినియోగిస్తున్నారు. వీటివల్ల జనాలకు వాంతులు విరేచనాలు దురదలు తీమర్లు గజ్జి తామర మలేరియా తదితర వ్యాధులు వ్యాపించడంతో వైద్య ఖర్చులు భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా అధికారులు తాగునీటి ట్యాంకును శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని దళిత ప్రజలు కోరుతున్నారు..

శింగనమల చెరువు స్వప్నం ..
నెరవేర్చిన ఘనత జగన్‌దే

– ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

విశాలాంధ్ర–శింగనమల : రాష్ట్రాన్ని అనేక మంది ముఖ్య మంత్రులు, ఎమ్మెల్యేలు పరిపాలించినా శింగనమల చెరువు లోక లైజేషన్ చేసిన వారు లేరని, ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లిన వెంటనే, నాలుగున్నర దశాబ్దాల ప్రజల కలను నెరవేర్చారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. శింగన మల మరువకొమ్మలో నియోజకవర్గ రైతులు ఏర్పాటు చేసిన స్థూపాన్ని ఎమ్మెల్యే పద్మావతి శనివారం ప్రారంభించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ శింగనమలశ్రీ రంగరాయల చెరువు జిల్లాలోనే అతి పెద్దదన్నారు. ఈ చెరువులో నీరు ఉంటే భూగర్భ జలాలు పెరిగి చుట్టుపక్కల అనేక గ్రామాల రైతన్నలు వ్యవ సాయం చేసుకోవటానికి అనుకూలంగా ఉంటుందన్నారు. గతంలో లోకలైజేషన్ అనే పదాన్ని రాజకీయ పార్టీలు 1978 నుంచి ఎన్నికల హామీగా మార్చేశారన్నారు, ఒకానొక దశలో టిడిపి హయాంలో లోకలైజేషన్ జీవో తెచ్చామని తప్పుడు ప్రచారం చేసుకున్నారన్నారని, ప్రజలు వారిమాటలు నమ్మ లేదన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడు నాలుగేళ్ల పాటు శింగన మల చెరువుకు నీళ్లు వచ్చాయి.. నార్పల బహిరంగ సభలో లోకలైజేషన్ చేస్తామని హామీ ఇచ్చారు, ఆయన అకాల మరణంతో హామీ నెరవేరలేదన్నారు. కనీసం నీరు విడిపించే దిక్కు లేకుండా పోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శింగనమల చెరువుకు టీఎంసీ నీరు కేటాయించే విధంగా జీవో తెచ్చిం దన్నారు. హంద్రీ–నీవా కాలువ ద్వారా పీఏబీఆర్, అటు నుంచి మిడ్ పెన్నార్ అక్కడి నుంచి దక్షిణ కాలువ ద్వారా శింగమల చెరువుకు నీళ్లు రానున్నాయని చెరువు నీటి నిల్వ సామర్థ్యం ఒక టీఎంసీ. నీరు వదిలితే ఏటా పంటలు పండుతా యన్నారు. చెరువులో నీరు ఉంటే 300 మంది మత్స్యకారుల కుటుంబాలకు ఎంతో ఆధారం లభిస్తుందని చెప్పారు.

రైతులను మోసం చేసిన జగన్

విశాలాంధ్ర–రాయదుర్గం రూరల్: మాటతప్పం.. మడమ తిప్పం.. అనే డైలాగుతో రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులను నట్టేట ముంచాడని ఏపీ రైతు సంఘం తాలూకా ప్రధాన కార్య దర్శి తిప్పేస్వామి అన్నారు. రైతులకు ఇచ్చిన మాట నీలబెట్టు కునేందుకు సీఎం జగన్ కనీన ప్రయత్నం కూడా చేయలేదన్నారు. ఒక్క మాట ఇస్తే దానికోసం ఎంత దూరమైన వెళ్తానని మాటలు కోతలు కోసే పెద్దమనిషి పగటిపూట 9 గంటల సంగతి దేవుడెరుగు, రాత్రి పగలు కలిపి కూడా 6 గంటల దాటి ఇవ్వడం లేదన్నారు. దీనికి తోడు వేళా పాలలేని కోతలు వల్ల విద్యుత్ సమస్యతో మోటర్లు పాడవడంతో సకాలంలో నీరందక పంటలు ఎండిపోతు న్నాయన్నారు. బొమ్మనహల్, కణేకల్, గుమ్మగట్ట మండలాల పరిధిలో వేల ఎకరాల్లో చేతికి వచ్చిన పంట నోటికి అందక పోవడంతో రైతుల గుండెలు బాదుకుంటున్నరన్నారు. కొందరు రైతులు పశువులకు, గొర్రెలకు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మనహాల్ మం డలం, రాయదుర్గం తాలూకా రైతులను కలుపుకుని విద్యుత్ కార్యాల యాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు..

– కలెక్టర్ ఎం.గౌతమి

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలు సైతం త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వెనుక బడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరా ములు జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ 1952 డిసెంబర్ 15 అర్ధరాత్రి పొట్టి శ్రీరాములు తన ఆశయసాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యారని, స్వాతంత్ర ఉద్యమంలో కూడా శ్రీ పొట్టి శ్రీరాములు గాంధీ మార్గంలో నడిచి అనేక ఉద్యమాలలో ప్రముఖపాత్ర వహించి స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తింప బడ్డారని తెలిపారు. వీరి జీవితం అందరికీ ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, బీసీ సంక్షేమ శాఖ డీడీ ఖుష్బూ కొఠారి, ఎస్డీసి ఆనంద్, హ్యాండ్లూమ్స్ అభివృద్ధి అధికారి బసవరాజు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: ఆంధ్రప్రదేశ్ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శనివారం పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవలు, ప్రాణ త్యాగం గురించి కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకొని విధుల్లో పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఎస్.లక్ష్మినారాయణరెడ్డి, ఆర్ ఐ రాముడు, ఏఒ శంకర్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని పోలీస్ స్టేషన్ సర్కిల్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద శనివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తలుపుల సురేంద్రనాథ్ సెక్రటరీ అశ్వర్థ రంగయ్య వాసవి క్లబ్ అధ్యక్షుడు అశ్వర్థ నాగేంద్ర గుప్తా ఇంటర్నేషనల్ సెక్రటరీ భూమా సూర్యనారాయణ జిల్లా ట్రెజరర్ కందూరు సుబ్బరామయ్య శెట్టి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి నివాళులర్పించారు పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు, రాష్ట్ర ప్రజల కోసం ఆయన ప్రాణాలు త్యాగం చేశారన్నారు ప్రతి ఒక్కరు పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అత్యధిక మెజారిటీతో విజయదుందుబి మోగిస్తాం..

-ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర–రాప్తాడు: పరిటాల సునీత ఇచ్చిన అనేక హామీలు రాప్తాడు నియోజకవర్గ చరిత్రలో కలి సిపోతే వాటిని నిజాలు చేసి చూపిం చానని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం వైసీపీ పార్లమెంటు, అసెంబ్లీ నియో జక వర్గాలకు అభ్యర్థులను ప్రకటిం చిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు రాప్తాడులో మళ్లీ బరిలో నిలుస్తున్నానన్నారు. 2019లో ఎమ్మెల్యే అయిన వెంటనే పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకొచ్చానని.. రామగిరిలో వేలాదిమంది పేద రైతులకు ఉచిత బోర్లు వేశామన్నారు. మహిళల ఉపాధికి గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటుకు భూములు కేటా యించడంతో పాటు 10 వేల మంది మహిళా పాడి రైతుల కోసం అమ్మెయిరీ తెచ్చామని, 17 వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టామని, 20 వేల ఇంటిపట్టాలు లబ్ధిదారులకు అందజేశామని... మరో 10 వేల ఇళ్లకు డీపీఆర్ మంజూరైందన్నారు. డీబీటీ, నాన్ డీబీటీ కింద నియో జకవర్గంలో రూ.3 వేల కోట్లు ప్రజలకు పంపిణీ చేశామన్నారు. చరిత్రలో ఎప్పుడూ నీళ్లు చూడని చెరువులకు సైతం నీళ్లు తీసుకొచ్చి మరువలు పారించామని చెప్పారు. జగనన్న పాలనలో రూ.117 కోట్లతో 110 గ్రామాలకు పిఎబిఆర్ నీళ్లు,గొల్లపల్లి రిజర్వాయర్ నుం చి 48 గ్రామాలకు నీళ్లు తీసుకొస్తున్నామని.. మరోసారి జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసు కుందామని తెలిపారు.

పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర–ఉరవకొండ: ఈనెల 18వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ మండలాధ్యక్షులు హారుణ్ రషీద్ పేర్కొన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు నడపాలని పరీక్షలు రాసే సమయంలో విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. కేంద్రాల వద్ద మెడికల్, తాగునీరు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. ఫీజులు చెల్లించలేదని హాల్ టికెట్లు ఇవ్వకుండా పాఠశాలల యాజమాన్యం వేధించకూడదన్నారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రఫీ, హనీఫ్, శివ, వంశీ, సుధీర్, అనిల్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు సిద్ధం

విశాలాంధ్ర–పామిడి : పామిడి పట్టణంలో ఈ నెల 18 నుంచి 8 కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని ఎంఈఓ జయనాయక్ తెలిపారు. మొత్తం 1064 మంది విద్యార్థులు పది పరీక్షలు రాస్తు న్నట్లు పేర్కొన్నారు. 44 మంది ఇన్విజిలేటర్లు విధుల్లో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతున్నా యన్నారు. విద్యార్థులు అరగంట ముందే హాల్ టిక్కెట్తో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచించారు.

మాదిగ దండోరా స్థలం కబ్జాకు యత్నం

– చర్యలు తీసుకోవాలని వినతి

విశాలాంధ్ర–పామిడి : జగన్ పాలనలో దళిత భూములకు రక్షణ కరువైం దని, గతంలో మాదిగ దండోరా కార్యాలయంకు కేటాయించిన స్థలంను కబ్జా చేయుటకు ప్రయ త్నాలు జరుగుతున్నాయని వాటిని కాపాడాలని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి యంసి.సుంకన్న శనివారం తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల పక్కన (రెడ్డి చావిడి) సర్వే నెంబర్లు 855 బి2 లో 13 సెంట్లు కలిగి ఉంది. అందులో మాదిగ దండోరా కార్యాలయానికి 7 సెంట్లు 2003 సంవత్సరం తాహశీల్దార్ స్థలం కేటాయించారు.అయితే ఆస్థలాన్ని రికార్డులు తారుమారు చేసి అన్యాక్రాంతం చేయడానికి పంచాయతీశాఖ కార్యదర్శి చంద్రశేఖర్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప, హాస్పిటల్ కమిటీ చైర్ పర్సన్ రామచంద్ర, పామిడి పట్టణ వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ స్థలం నందు షాపింగ్ కాంప్లెక్స్ కట్టేందుకు ప్రయత్నిస్తున్నారు, దళితులకు కేటాయించిన స్థలాన్ని ప్రభుత్వ అధికారులను, ఎమ్మెల్యే ఎను అడ్డం పెట్టుకొని కబ్జా చేసేందుకు కొందరు వైసీపీ నాయకులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమగ్ర విచారణ జరిపి స్థలాన్ని భూకబ్జాదారుల నుండి కాపాడాలని కోరారు.

మాత శిశు సంరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర–రాప్తాడు: మాతాశిశు సంరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఐసీడీఎస్ సూపర్వైజర్లు నాగరత్న, హేమలత తెలిపారు. శనివారం మండలంలోని రాప్తాడు, చాపట్ల గ్రామాల్లోనీ అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంగన్వాడి సిబ్బంది, చిన్నారులతో ర్యాలీ నిర్వహించి, అంగన్వాడి కేంద్రంలో లభ్యమయ్యే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. వారు మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి మంచి పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. హిమోగ్లోబిన్ సరిపడ ఉంటే ప్రసవ సమయంలో ఎటువంటి ఇబ్బంది ఉండదున్నారు. దీనికోసం సీఎం జగన్ ప్రభుత్వం నెలకు సరిపడా వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సైతం అందిస్తుందన్నారు. ముఖ్యంగా గర్భవతులు, బాలింతలు కొర్రలు, సామలు, అందు కొర్రలు, ఉదలు, రాగులు, మినుములు, జొన్నలు తదితర సిరి ధాన్యాలను ఆహారంగా తీసుకోవడం ద్వారా రక్తహీనతను అధికమించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ముత్యాలమ్మ, మణిమాల అంగనవాడి హెల్పర్లు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ బలగాల కవాతు..

విశాలాంధ్ర–రాప్తాడు: మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల నేపథ్యంలో కేంద్ర రక్షణ బలగాలు, స్థానిక పోలీసులు శని వారం సాయంత్రం రాప్తాడు, ప్రసన్నాయపల్లి, చిన్మయనగర్, హం పాపురం గ్రామ వీధుల్లో కవాతు నిర్వహించాయి. ఎన్నికల్లో ప్రజలు ప్రశాం తంగా ఎన్నికల్లో పాల్గొనేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని బీఎస్ ఎఫ్ అధికారి ధర్మేంద్రసింగ్, సీఐ మునిస్వామి మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలలో మోహరిస్తామన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 17, మార్చి 2024

వికే ఆదినారాయణ రెడ్డి నగర్‌గా నామకరణం..

- గుడిసెలు ఏర్పాటు చేసిన నిరుపేదలు..
- పట్టాలు మంజూరు చేయాల్సిందే ..
- పోరాటం ఆగదు
- సీపీఐ లేపాక్షి మండల కన్వీనర్ శివప్ప...

నినాదాలు చేస్తున్న సీపీఐ నాయకులు..

విశాలాంధ్ర-లేపాక్షి : ప్రజల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి నిరంతరం ప్రజల సేవకు కృషి చేసిన ఆదినారాయణ రెడ్డి గత చరిత్రలో ఎన్నో పోరాటాలు చేసి భూములు పేదలకు దక్కే విధంగా పోరాడిన మహానుభావుడు.. ఆయన సేవలకు గుర్తుగా నిరుపేదలు ఏర్పాటు చేసుకున్న కాలనీకి కామ్రేడ్ వీకే ఆదినారాయణరెడ్డి కాలనీగా నామకరణం చేస్తున్నట్టు సీపీఐ మండల కార్యదర్శి శివప్ప పేర్కొన్నారు. శనివారం ఉదయం లేపాక్షిలోని కంచి సముద్రం రోడ్డులో సర్వే నంబర్ 358.361 గల నెంబర్లలో ప్రభుత్వ భూమిలో సీపీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసి వాటిపై సీపీఐ జెండాలను నాటి పోరాటానికి పిలుపునిచ్చారు. నిరుపేదల ఆ స్థలంలోని పిచ్చి మొక్కలు ముళ్లపొదలను తొలగించి గుడిసెల నిర్మాణానికి పోనారు. అక్కడే వంటావార్పు కార్యక్రమాలు చేయడమే కాకుండా అక్కడే నివాసం ఉంటున్నారు.

అధికారులు పేదల పట్ల నిర్లక్ష్యం వహించకుండా పట్టాల మంజూరు చేసి నిర్మించుకునే విధంగా చూడాలని కోరారు. న్యాయం చేయకపోతే భవిష్యత్ రోజుల్లో పెద్ద ఎత్తున భూ పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి గోవిందప్ప గంగాధరప్ప సహాయ కార్యదర్శి గౌతం కుమార్ వ్యవసాయ సంఘం నాయకుడు గంగన్న మదిలేటప్ప, సీపీఐ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కార్మికులకు శానిటరీ కిట్టు అందజేసిన యువర్స్ ఫౌండేషన్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పురపాలక సంఘ ఆధ్వర్యంలో విధులు నిర్వర్తిస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులు 50 మందికి శానిటరీ అందజేయడం జరిగిందని యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి బండి నాగేంద్ర తెలిపారు. శనివారం ఈ సందర్భంగా కొత్తపేటలోని యువర్స్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

అనంతరం కమిషనర్ మాట్లాడుతూ యువర్ ఫౌండేషన్ సంస్థ ఇప్పటికే పట్టణ గ్రామీణ ప్రాంతాలలో వివిధ రకాల సేవలు చేస్తూ ప్రజల మన్ననలు గుర్తించారని తెలిపారు.

మున్ముందు పేద ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని వారు కోరారు. తదుపరి యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర కార్యదర్శి జయరాం మాట్లాడుతూ యువర్స్ ఫౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, ప్రభుత్వ పాఠశాలలలోని పేద విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేయడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ పోలా ప్రభాకర్, సి.కే రామాంజనేయులు, శాంద్‌బాషాతో పాటు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణకు ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు

విశాలాంధ్ర-ధర్మవరం : ఆంధ్రప్రదేశ్ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని, ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కలవల మురళీధర్, వాసవి మహిళా మండలాధ్యక్షురాలు రూపా రాగిణి పేర్కొన్నారు.. శనివారం పట్టణంలోని కేపీటీ వీధిలోని వాసవి దేవాలయం నుండి చిత్రపటాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి, కాలేజీ సర్కిల్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి 123వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆంధ్రకు రాష్ట్ర హెూదా తెచ్చిపెట్టిన భారతీయ వీరుడు అని మద్రాస్ రాష్ట్రం నుండి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన మహానుభావుడని కొనియాడారు. ఆయన జీవితాంతం సత్యం, అహింస, దేశభక్తి, హరిజనుల అభ్యున్నత కోసం ఉద్యమించారని తెలిపారు. నగర సంకీర్తన బృందం ప్రెసిడెంట్ గోపా చంద్ర పాల్గొన్నారు.

పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు అంబటి అవినాష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు ప్రజల మేలు కోసం ప్రాణ త్యాగం చేసిన మహాత్ముడు అని కొనియాడారు. కార్యక్రమంలో కలవల రఘు, దేవతా శ్రీనివాస్, రేగంటి రెడ్డి వంశీరాం తదితరులు పాల్గొన్నారు.

త్యాగం మరువలేనిది..

విశాలాంధ్ర-ధర్మవరం: పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం మరువలేనిదని కేహెచ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కళాశాలలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను అధ్యాపకులు, విద్యార్థులు తెలుగు శాఖ విభాగాధిపతి ఎస్.సమీవుల్లా ఆధ్వర్యం లో నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రులకు ప్రాతః స్మరణీయులు, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతులు పొట్టి శ్రీరాములు అని గుర్తు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు చిట్టెమ్మ, షమీఉల్ల, గోపాల్ నాయక్, కిరణ్ కుమార్, భువనేశ్వరి, స్వామి, పుష్పావతి, ఆనందు, సరస్వతి, సౌజన్య లక్ష్మీ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్‌లోని ప్రధాన శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి పొట్టి శ్రీరాములకు పాఠకులు, సిబ్బంది నడుమ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శివమ్మ, రమణ నాయక్, గంగాధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు అందుబాటులో ఉంటా ...

విశాలాంధ్ర-కదిరి : పట్టణంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఎల్లపుడు అందుబాటులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని పలు వీధుల్లో పర్యటించిన ఆయన పట్టణవాసులతో మమేకమవుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సమస్యలను సీఎం జగనన్న దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, కార్మికులందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. మాయమాటలు చెప్పే ప్రతిపక్షాలను నమ్మరాదన్నారు. అమరజీవి. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికి సాధిక్‌భాష పాల్గొన్నారు.

పదోన్నతులు రావడం శుభదాయకం

విశాలాంధ్ర-ధర్మవరం: జూనియర్ కళాశాల అధ్యాపకులకు పదోన్నతులు రావడం శుభదాయకమని డిఐఈఓ రఘునాథరెడ్డి, ఆర్ఐఓ సురేష్ బాబు తెలిపారు. శనివారం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 197 మంది అధ్యాపకులకు ప్రిన్సిపాల్‌గా పదోన్నతులు కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలను తెలియజేశారు. జిల్లాలో 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను నియమించారని తెలిపారు. అందులో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తచెరువుకు జ్యోతిర్లత, పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సుదర్శన్‌లు ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారని తెలిపారు.

రేపు రఘువీరారెడ్డి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-అగళి : మండలంలో సోమవారం సీడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ కన్వీనర్ లోకేష్ బి బ్లాక్ అధ్యక్షుడు త్యాగరాజు తెలిపారు. ఉదయం 8 గంటలకు పి. బ్యాడిగేరా గ్రామంలో ప్రారంభమైన ఎన్నికల ప్రచారం పిబ్యాడిగేరా, యు.తోణసనపల్లి, కేంకేరా, వడగుంటనహళ్లి, హెచ్‌డి హళ్లి వద్రహట్టి, గాయత్రి కాలనీ, హెచ్చిహళ్లి తాండ,దేవరాహళ్లి, హుళ్లేకేరా,మధూడి గొల్లహట్టి, ఇరిగేపల్లి గొల్లహట్టి, ఇరిగేపల్లి, నందరాజనపల్లి, రామాపురం, రాగినింగన పల్లి, బొమ్మరసనపల్లి, నరసేగౌడనపాళ్యం, హను మానపల్లి, కోడిపల్లి, పూలపల్లి, దాసేగౌడనపల్లి, జంగమరహళ్లి, ముక్కడంపల్లి, తదితర గ్రామాల్లో అరగంట చొప్పున రఘువీరారెడ్డి ప్రచారం కార్యక్రమం వుంటుందన్నారు. ఆయా గ్రామంలో ప్రజాలందరిని ఒక చోట చేరేలా చేసి రఘువీరారెడ్డి ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ హాజరతారని, కావున అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజవంతం చేయాలని కోరారు.

మెగాలోక్ అదాలత్‌లో 182 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కోర్టులలో శనివారం జరిగిన జాతీయ మెగాలోక్ అదాలతో 182 కేసులు పరిష్కారం జరిగిందని సీనియర్ సివిల్ జడ్జ్, చైర్మన్ ఏ.గీతావాణి పేర్కొన్నారు. రాజీ మార్గమే రాజమార్గంగా జాతీయ లోక్‌అదాలత్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. విడాకుల కేసులు 4, బ్యాంకు రుణం కేసులు 27 (రికవరీ సొమ్ము రూ.5,76,000), సివిల్ కేసులు 24, గొడవ కేసులు 48, చెక్‌బౌన్స్ కేసులు 6 (రికవరీ సొమ్ము రూ.15,60,000), భరణం కేసులు 4, పేకాట కేసులు 61 (రికవరీ రూ.1,24, 330), సారా కేసులు 8 (రికవరీ సొమ్ము రూ.27, 000) 182 కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్‌జడ్జ్ శివపార్వతి, రమ్యసాయి పాల్గొన్నారు.

పెనుగొండలో..

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుగొండలో నిర్వహించిన మెగాలోక్ అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి శంకర్ రావు, జూనియర్ సివిల్ జడ్జి ముజిబ్ పసపల సయ్యద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు హాజరయ్యారు. సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ కక్షిదారులు తమ కేసులను రాజీచేసుకోవాలని సూచించారు. 44 కేసులు పరిష్కారమయ్యాయని కోర్టు సిబ్బంది తెలిపారు కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది శివశర్మ, పెనుకొండ మున్సిపాలిటీ లీగల్ అడ్వైసర్ అశ్వర్థనారాయణ, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

జగన్ గెలుపే మా లక్ష్యం ..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజక వర్గంలో గత 5 సంవత్సరాలుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్శితులై మంత్రి ఉషశ్రీ చరణ్ నాయకత్వంపై ఉన్న నమ్మకంతో శనివారం 250 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరాయి. పేద ప్రజలు సంతోషంగా ఉండాలన్న, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలన్న మన జగన్ వల్లే సాధ్యం అన్నారు. మీ కుటుంబ భవిష్యత్తు, మీ పిల్లల భవిష్యత్తు కోసం జగన్ అన్న ఎన్నోసార్లు బట్టన్‌నొక్కి జీవితాలలో వెలుగు నింపారని గుర్తు చేశారు. కావున మే 23న మనమందరం ఒక్కసారి ఫ్యాన్ గుర్తుపై బట్టన్ నొక్కి జగన్ అన్న రుణం తీర్చుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పుష్పం సుధాకర్ రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, వైస్ చైర్మన్ సునీల్, టౌన్ కన్వీనర్ బోయనర్సింహులు, తయుభ్ రామాంజనేయులు, కొండల రాయుడు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి..

విశాలాంధ్ర-ధర్మవరం : ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎంతోమంది పేద విద్యార్థులను ఆదుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నాడు..పట్టణంలోని 1వ వార్డుకు చెందిన శ్రీనివా సులు కుమార్తె ఎం.రుక్మిణి అన్నమాచార్య యూనివర్సిటీలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతోంది. తనకు ల్యాప్‌టాప్ అవసరం ఎంతో ఉందని నాన్నకు తెలపడంతో, సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి శనివారం ఆ కుటుంబాన్ని పిలిపించి తన వంతుగా రూ.36 వేల విలువచేసే ల్యాప్‌టాప్‌ను విద్యార్థినికి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువుకు పేదరికం ఎప్పుడూ అడ్డుకాదని, ప్రతి కుటుంబంలో ఉన్న పిల్లలందరినీ కూడా అవకాశం ఉన్నంత వరకు పై చదువులు చదివించిన నాడే తల్లిదండ్రులకు మంచి ఆస్తి అని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. బై ముతక రమణాపాల్గొన్నారు.

వృద్ధ దంపతులకు నిత్యావసర సరుకుల అందజేత

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని తారక్ చేత ట్రస్ట్ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రకాలుగా సేవలు చేస్తూ, ప్రజల వద్ద, దాతల వద్ద, అధికారులు, అనధికారుల వద్ద మంచి మన్ననలు పొంది, మున్ముందుకు దూసుకుపోతున్నారు. సేవ చేయడం అంటే తారక్ చేత ట్రస్ట్ వారికే చెల్లుతుంది అని ప్రజల మన్ననలు కూడా పొందుతున్నారు. గీతా నగరంలో సూర్యనారాయణ నారాయణమ్మ అనే వృద్ధ దంపతులు జీవిస్తున్నారు. వీరికి సంతానం లేకపోవడంతో ఉన్నదాంట్లోనే జీవనం సాగించేవారు. భర్త అంతక్రియలు కూడా తారక్ చేత ట్రస్ట్ వారే నిర్వహించారు. ఒంటరి వృద్ధురాలైన నారాయణమ్మకు కడుపునిండా అన్నం పెట్టడానికి ఎవరు లేకపోవడంతో తారచేత ట్రస్ట్ సభ్యులందరూ కూడా ఆమెకు భరోసా ఇచ్చి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. ట్రస్ట్ సభ్యులను పట్టణవాసులు అభినందించారు.

పది పరీక్షలకు అంతా సిద్ధం

విశాలాంధ్ర-పెనుకొండ: మండల కేంద్రంలో 18వ తేదీ నుంచి మొదలవుతున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సెంటర్లను తయారు చేశామని ఎంఈఓ చంద్రశేఖర్, సుధాకర్ తెలిపారు. 10వ తరగతి పరీక్షలకు 3 కేంద్రాలుగా ఉన్నాయని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 1వ సెంటర్లో 240 మంది 2వ సెంటర్లో 260 మంది ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 240 మంది పరీక్షలు రాయనున్నారని అందరికీ విద్యుత్తు మంచినీరు బల్లలు బాగా ఏర్పాటు చేశామని మండల వ్యాప్తంగా 9 ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు 6 ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థుల పరీక్షలు రాయపోతున్నారని పరీక్షల కాలపరిమితి 9:30 నుంచి 12:45 వరకు ఉంటుందని విద్యార్థుల పరీక్షలు బాగా రాసి ఎటువంటి ఇబ్బందులు గురివ్వకుండా పోలీస్ బందోబస్తు, ఆరోగ్య శాఖ వారి పర్యవేక్షణ ఉంటుందని పరీక్షల నిర్వహణ కోసం 3 గురు చీఫ్ సూపర్‌డెంట్లు ముగ్గురు డిపార్టుమెంట్ ఆఫీసర్లు నియమించామని ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు.

ఉమ్మడి పార్టీల అభ్యర్థి సవితమ్మకు గ్రామస్తులు బ్రహ్మరథం..

విశాలాంధ్ర-సోమందేపల్లి: టీడీపీ, జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత శనివారం నాగినేని చెరువు, తాండా, భూసయ్యగారిపల్లి, వెలగమాకలపల్లి గుడిపల్లి తదితర గ్రామాలలో శనివారం ఆత్మీయ పలకరింపు పర్యటన నిర్వహించారు. గ్రామస్తులు ఆమెకు పూలవర్షం కురిపిస్తూ గజమాలతో స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, వీధి బల్బులు, మంచినీటి సౌకర్యం కల్పించిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమేనని, గత ప్రభుత్వ కాలంలో 90 శాతం పనులు పూర్తి చేసి మిగిలిన 10 శాతం పనులు నిలిచి పోతే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం ఆ పనులను కూడా పూర్తి చేయకపోవడంతో గ్రామాలు మురికివాడల్లా తయారయ్యాయని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి శూన్యం అన్నారు. గత మన తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన కియా పరిశ్రమతో ప్రతి గ్రామంలోనూ వందమంది పైగా యువకులు కియా అనుబంధ పరిశ్రమల్లో పనిచేసుకుంటూ ఉపాధి పొందుతున్నారని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగం అభివృద్ధి విలయతాండవం ఆడుతున్నాయని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి వంద రూపాయలు పేద ప్రజల అకౌంట్‌లోకి వేసి మరో బటన్ నొక్కి వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ ఎమ్మెల్యే శంకర్ నారాయణ గ్రామాలను పట్టించుకోవడంతో ఆయనపై ప్రజలు తిరుగుబడతారని ఉద్దేశంతోనే జగన్ మరో వలస పక్షిని తీసుకువచ్చి పెనుకొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమించాడని పేర్కొన్నారు. ఈమెకు కూడా ఓట్లు వేస్తే శంకర్ నారాయణ మాదిరిగా గ్రామాలను, ప్రజలను కొల్లగొట్టి వలస పక్షి వెళ్లిపోతుందన్నారు. మీ సవితమ్మ అలా కాదని నియోజకవర్గంలో మా నాన్న పూల రామచంద్ర రెడ్డి ప్రతి గ్రామంలోనూ రోడ్లు డ్రైనేజీలు స్కూల్ బిల్డింగులు అన్ని వసతులు కల్పించారని ఆయన్ను ఆదర్శంగా తీసుకొని అందరికీ కూత వేటు దూరంలోనే అందుబాటులో ఉంటూ ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. చెరువు తండాలో సుమారు 60 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు డివి ఆంజనేయులు, మాజీ సర్పంచులు అశ్వప్ప, కొలింపల్లి శ్రీనివాస రెడ్డి, బేల్దారి చంద్ర భాను కీర్తి మాజీ జెడ్పీటీసీ వెంకటరమణ, భూసయ్యగారిపల్లి నాగరాజు, తుంగోడు హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

నిబద్ధతతో పని చేద్దాం...

- కందికుంట వెంకటప్రసాద్ పిలుపు

మాట్లాడుతున్న టీడీపీ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి: తాలూకా సమగ్రాభివృద్ధి కోసం నిబద్ధతతో పని చేయాలని టీడీపీ నాయకులు కార్యకర్తలకు టీడీపీ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలిపునిచ్చారు. శనివారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కందికుంట యశోద దేవిని ప్రకటించిన చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌కు ధన్యవాదలు తెలిపారు. రానున్న 50 రోజుల్లో టీడీపీ మేనిఫెస్టోను ప్రతి ఇంటి వద్దకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఇక్కడ జరిగే ఎన్నికలు కులాల మతాల మధ్య పోటీ కాదన్నారు. 20 ఏళ్ల నుంచి పదవి ఉన్న లేకున్నా ప్రజల కోసం నిస్వార్థంగా కందికుంట కుటుంబం పని చేసిందని తెలిపారు. టీడీపీ అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఘన విజయం సాధిస్తానన్న నమ్మకం తనకు బలంగా ఉందన్నారు. నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో వైకాపా ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని తెలిపారు.

డ్వాక్రా మహిళల అభివృద్ధే ధ్యేయం

విశాలాంధ్ర-తాడిమర్రి: డ్వాక్రా మహిళల అభివృద్ధి ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం వైయస్సార్ ఆసరా చెక్కులు డ్వాక్రా మహిళ లకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సీఎం అయితే రాష్ట్ర అభివృద్ధి అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పిటిసి పొరల సావిత్రి, ఎంపీపీ పార్టీలు భువనేశ్వర్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బేల్దారి రామాంజనేయులు, సచివా లయాల కన్వీనర్ సాయి నాథరెడ్డి పాల్గొన్నారు.

నిమ్మలకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-గోరంట్ల: 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అక్రమాలకు అవినీతికి తావు లేకుండా దివంగత ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న నిమ్మల కృష్ణప్పను నమ్ముకొని రాజకీయం చేస్తున్నామని అయితే టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లు చేనేత కులానికి చెందిన సీనియర్ బీసీ నాయకుడికి కనీసం ఎమ్మెల్యే స్థానం లేదా ఎంపీ స్థానం ఇవ్వకపోవడం చాలా బాధాకరమని నిమ్మల కృష్ణప్పకు 2024 ఎన్నికలలో పోటీ చేయడానికి వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. గోరంట్లలోని నిమ్మల ఇంటి వద్ద కార్యకర్తలు శనివారం సమావేశం నిర్వహించిన సందర్భంగా మిమ్మల్నే నమ్ముకున్నాం ఎక్కడికి వెళ్లాలి 2019లో కూడా ఇలాగే మోసం చేశారని కేసులు పెట్టారని, బీసీలు ఎస్సీ ఎస్టీ మైనార్టీలు అధికంగా ఉన్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానం ఎమ్మెల్యే అభ్యర్థిగా నిమ్మల కృష్ణప్పను చివరి వరకు ప్రకటించి జాబితాలో పేరు లేకపోవడం బాధాకరమన్నారు. హిందూపురం పార్లమెంట్ టీడీపీ స్థానం అయినా కేటాయించాలని అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడి డబ్బు ఆశ చూపితే తప్ప టికెట్లు ఇవ్వరా అంటూ ప్రశ్నించారు. నిమ్మల కృష్ణప్పతో ఓడిసి మండలాధ్యక్షుడు అల్లా బకష్ .. అధిష్టానానికి లోబడి నడుచుకోవాలని చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి నిమ్మల కృష్ణప్పకు న్యాయం జరిగేలా చూడడం జరుగుతుందని నచ్చజెప్పారు.

కదంతొక్కిన టీడీపీ శ్రేణులు...

- సూరి మాకొద్దు.. పరిటాల శ్రీరామే ముద్దు

విశాలాంధ్ర-ధర్మవరం: పరిటాల శ్రీరాముకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే సీటు ఇవ్వకపోవడంతో ధర్మవరం పట్టణంలో టీడీపీ శ్రేణులు కదం తొక్కారు. మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు తప్ప ఎవరికి టికెట్ ఇచ్చినా తాము గెలిపించుకుంటామని తెలిపారు. నాలుగేళ్లుగా టీడీపీని కాపాడింది పరిటాల శ్రీరామ్ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి టీడీపీ శ్రేణులు పరిటాల అభిమానులు వేలాది సంఖ్యలో ధర్మారంలోని కాలేజీ సర్కిలుకు చేరుకొని అక్కడినుండి గాంధీ సర్కిల్ వరకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు."సూరి మాకొద్దు" అంటూ నినాదాలను హెూరెత్తించారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎక్స్ ఎమ్మెల్యే సూరి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఏ రోజూ కార్యకర్తలను పట్టించుకోలేదని మండిపడ్డారు. 2019 ఎన్నికల్లో పార్టీ ముఖం చూసి సహకరించామని, ఓడిపోయిన కొద్ది రోజులకే సూరి నమ్ముకున్న మమ్మల్ని వదిలేసి పోయి బీజేపీలో చేరారని తెలిపారు. పార్టీ పరిస్థితి ఏంటి ఎలా అని ఆలోచన లేకుండా కేవలం తన వ్యాపారాల కోసం పార్టీని వీడటం దారుణం కాదా అని ప్రశ్నించారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అనాథలు మారితే పరిటాల శ్రీరామ్ ధర్మారం కొచ్చి, అందరికీ అండగా, తోడుగా ఉంటూ మాకెంతో ధైర్యాన్ని కల్పించాలని తెలిపారు. ఆనాడు చంద్రబాబుకు తాము విజ్ఞప్తి చేస్తే పరిటాల శ్రీరాముని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటన చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. నాడు పరిటాల శ్రీరామ్ ధర్మవరం నియోజకవర్గంలో పార్టీకి ఊపిరి పోశారన్నారు. నాలుగేళ్లుగా పరిటాల శ్రీరామ్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గ్రామ గ్రామాన టీడీపీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి, గట్టి ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. కానీ అధిష్టానం మాత్రం పొత్తులు అంటూ ఆ టికెట్లు బిజెపికి కేటాయించడంలో మర్మమేమో తెలియదని తెలిపారు. చంద్రబాబు నాయుడు చెప్పిన ప్రకారం టిడిపి బిజెపికి ఇస్తామంటే తాము అడ్డుకోమని కానీ ఆనాడు నూరి పార్టీని విడిచిపెట్టిన వారికి తిరిగి టికెట్ ఇవ్వడం మాకు చాలా బాధాకరమని వారు తెలిపారు. ఇప్పుడు కూడా టిడిపి భారీ మెజారిటీతో గెలుపొందే సందర్భంగా టికెట్టును టిడిపికి కేటాయించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే టిడిపి టికెట్ను పరిటాల శ్రీరామ్కు మరోసారి పునః ఆలోచించి పొత్తులో భాగంగా శ్రీరామకు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. పరిటాల శ్రీరామకు టికెట్ ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు టికెట్ ఇస్తే తామంతా మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని తెలిపారు. యుద్ధ సైనికుల్లా భారీ ర్యాలీలో టీడీపీ శ్రేణులు పాల్గొనడంలో ఈ ర్యాలీ నిరసన విజయవంతమైంది. ఈ ర్యాలీని విజయవంతం చేసినందుకు సీనియర్ టిడిపి నాయకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

గుడిబండలో మేము సిద్ధం .. మా బూతు సిద్ధం

- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

విశాలాంధ్ర గుడిబండ : మండల కేంద్రంలో వైసీపీ ఆధ్వర్యంలో మేము సిద్ధం మా బూతు సిద్ధం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనని, మన ముఖ్యమంత్రి అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత జగనన్న సైనికులుగా భూత్ కన్వీనర్లపై ఉందని అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్.బి.నరసేగౌడ్, రాష్ట్ర కుంచిట ఒక్కలిగా

చైర్మన్ నళిని రంగే గౌడ్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి జి.బి. శివకుమార్, జెడ్పీటీసీలు అనంత రాజు, భూతరాజు మండల అధ్యక్షుడు, డి.ఎల్.యంజర్ గౌడ్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు దేవరాజు, ఎంపీపీ విజయ రంగే గౌడ్, స్థానిక సర్పంచ్ కరుణాకర్‌గౌడ్, మండలంలోని వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీలు గృహ సారథులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 17, మార్చి 2024

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

విశాలాంధ్ర - యాడికి: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు యాడికి సిఐ నాగార్జున రెడ్డి తెలిపారు. శనివారం తెల్లవారు జామున యాడికి మండలము చందన సమీపంలోని దైవాలమడుగు చెక్ పోస్ట్ దగ్గర రెండు ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

నెమలి వాహనంపై చంద్రమౌళీశ్వరుడు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ గవిమఠం శ్రీ స్థిత చంద్రమౌళీశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శనివారం సాయంత్రం నెమలి వాహనోత్సవం ఘనంగా జరిగింది. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని నెమలి వాహనం మీద ఉంచి చిన్న రథంపై ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగించారు. అంతకుముందు చంద్రమౌళీశ్వరస్వామి వారి మూల విరాట్ కు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ చిట్టెమ్మ, ఏజెంట్ అర్చకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్‌కు రుణపడి ఉంటా

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని ఉల్లికల్లు గ్రామానికి చెందిన తనను రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా నియమించినందుకు సీఎం జగన్మోహన్ రెడ్డికి, నియమకాన్ని బలపరిచిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివరెడ్డికి, డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరాంరెడ్డికి తప్పెట వెంకటనారాయణకు ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం వీరాంజనే యులు గెలుపు కోసం, శాయశక్తులా కృషి చేస్తానన్నారు, పార్టీ పటిష్టత కోసం పాటుపడ తానన్నారు.

శ్రీ ఆంజనేయస్వామి విశేష పూజలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి వారికి శనివారం విశేష పూజలు నిర్వహిం చారు. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు, సంతోష్ కుమార్ చార్యులు విశేష పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, నిర్మల్య విసర్జన, విష్ణు పారాయణం, అష్టోత్తర పూజలు నిర్వహించి పుష్పలంకరణ చేసి నైవేద్యం సమర్పించినా అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు. దర్శనానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

పరిటాల సునీతను భారీ మెజారిటీతో గెలిపిద్దాం

విశాలాంధ్ర-రాప్తాడు (రామగిరి): నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి పరిటాల సునీతను వచ్చే ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపిద్దామని మాజీ జెడ్పీటిసి రామ్మూర్తి నాయుడు పిలుపునిచ్చారు. శనివారం పేరూరు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూరుతుందన్నారు. మండల కన్వీనర్ దాసరి సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మాజీ ఎంపీపీ పరందామయాదవ్, మాదాపురం శంకర, సుబ్బు, శీనా, చాంద్ బాషా, కన్నా, దాదు, పాల్గొన్నారు.

చంద్రన్న తోనే సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుతోని రాష్ట్రంలో పేదల అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం మండలం లోని హరేసముద్రం గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబును గెలిపిస్తే ఈ పథకాలు మీ ఇంటికి చేరుతాయని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను అందించారు. రాయదుర్గం నియోజకవర్గం లో అభివృద్ధి చెందాలంటే కాలువ శ్రీనివాసులను ఎమ్మెల్యేగా గెలిపించుకొని చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. గ్రామంలో ఇంటింటి తిరుగుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లి తిప్పేస్వామి, టిడిపి నాయకులు సంజప్ప, ధనుంజయ, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థుల ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర-కొత్తచెరువు: హిందూపురం పార్లమెంట్ వైసిపి అభ్యర్థిగా శాంతమ్మను, పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా డి శ్రీధర్ రెడ్డిని, అధిష్టానం ప్రకటించడం పట్ల వైసిపి నాయకులు కార్యకర్తలు వర్షం వ్యక్తం చేశారు. వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం బాణాసంచారాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎంపీ ఎమ్మెల్యే టికెట్లు అధికంగా కేటాయించారు అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు పార్టీ నాయకులు కార్యకర్తలు వీరి గెలుపు నాకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్ ,సర్పంచ్ రాధా నాగరాజు, నాయకులు ఎల్లప్ప, మధు, అశోకు ,మన్నేరు ప్రసాదు, విశ్వనాథ్, మారుతి, కృష్ణమూర్తి, శివ,పూజారి పెద్దన్న పాల్గొన్నారు.

చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందాం

విశాలాంధ్ర-పామిడి: వైకాపా అరాచకాలకు అడ్డుకట్ట వేసి తెదేపా, జనసేన, భాజపా కూటమికి ఓట్లు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామని నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ మాజి ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ పిలుపునిచ్చారు. పామిడి మండలంలోని పలు కాలనీలో ఎన్నికల ప్రచారం చేసి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు గ్యారంటీ పథకాలతో పేద, మధ్యతరగతి కుటుంబాల భవితకు భద్రత ఉంటుందన్నారు. కార్యకర్తలకు ఎప్పటికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు పార్టీకి ఎంతో సేవ చేసాను గుంతకల్లు నియోజకవర్గం తేదేపా టికెట్ నాకే వస్తుందని కార్యకర్తలతో అన్నారు. ఆనంతరం లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెదేపా అభ్యర్థిగా ప్రకటిస్తే జితేంద్ర గౌడ్ అన్నని అత్యధిక మెజార్టితో గెలిపిద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గౌస్, రామాంజనేయులు, పల్లె శీన పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణాదారుడు అరెస్టు

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం: ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్ ఆదేశాల మేరకు ఈరోజు బ్రహ్మ సముద్రం పోలీసులు పోలేపల్లి పోలీస్ చెక్ పోస్టు వద్ద ఒకరిని అరెస్టు చేసి 576 కర్నాటక మద్యం పాకెట్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై పరశురాముడు మరియు సిబ్బంది ఆ చెక్ పోస్టు వద్ద తనిఖీ చేస్తుండగా... గోవిందయ్య దొడ్డి గ్రామానికి చెందిన రాజశేఖర్ కర్నాటక నుండి ద్విచక్ర వాహనంపై జిల్లాలోకి తీసుకొస్తున్నట్లు గుర్తించి అరెస్టు చేసి 576 కర్నాటక మద్యం పాకెట్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.

పార్లమెంటు స్థానం ఇవ్వాల్సిందే : నిమ్మల క్రిష్టప్ప

విశాలాంధ్ర-గోరంట్ల: తెలుగుదేశం పార్టీ 2024 సీట్ల కేటాయింపులో భాగంగా చేనేతలకు సరైన సముచిత న్యాయం కల్పించడం లేదని ఆఖరి నిమిషం వరకు పుట్టపర్తి శాసనసభ సీటు తనకు కేటాయించి చివరి నిమిషంలో మాజీ మంత్రి పల్లె కోడలు సింధూర రెడ్డికి ఇవ్వడం జరిగిందని తాను నన్ను నమ్ముకున్న నాయకులు కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయం తీసుకుంటానని మాజీ ఎంపీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల క్రిష్టప్ప పేర్కొన్నారు. సీట్ల కేటాయింపులో భాగంగా ఎంపీ ఎమ్మెల్యే సీట్లలో భాగంగా నిమ్మల కృష్ణప్పకు కేటాయించకపోవడం పట్ల శనివారం గోరంట్ల పట్టణంలోని నిమ్మల ఇంటి వద్ద పుట్టపర్తి, కొత్త చెరువు, బుక్క పట్నం ఓడిసి, నల్లమాడ గోరంట్ల తదితర మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. విలేకరులతో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీలో గతంలో తాను చెప్పిన వారికి మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు సీట్లు కేటాయించిన సందర్భం నుంచి నేడు నెలల తరబడి సీటు కేటాయించమని అడిగిన ఇవని పరిస్థితి ఏర్పడిందని, స్వర్గీయ నందమూరి తారక రామారావు 1982 పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం పార్టీ జెండాను మోయడం జరిగిందని అయినా నేడు తెలుగు దేశం పార్టీలో అలాంటి పరిస్థితి కనబడడం లేదని వాపోయారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అధికంగా ఉన్న పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు కావాలని కోరడం జరిగిందని సుముఖత చూపిన చివరి నిమిషంలో మార్చారని అయినా చేనేతలకు గుర్తించి హిందూపురం పార్లమెంట్ స్థానం ఇవ్వాలన్నారు, ఈ విషయంపై మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలసి చర్చించడం జరుగుతుందని ఏదో ఒక సీటు తనకు కేటాయించక పోతే తాను నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందన్నారు, మరోసారి తనను నమ్ముకున్న నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పార్టీలో ఉండాల లేదా పార్టీకి రాజీనామా చేయాలా లేకపోతే ఇండిపెండెంట్గా పోటీ చేయాలా అనే తదితర నిర్ణయాలను వెల్లడిస్తానని తెలిపారు, ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు అల్లా ప్రకాష్ వైస్ ఎంపీపీ ఇస్మాయిల్ రఘురాం రెడ్డి నిమ్మల చంద్రశేఖర్ ఎల్ఎన్ నారాయణస్వామి మాజీ మండల ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి క్రిష్టప్ప అంపయ్య పాల్గొన్నారు.

రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రజాసేవ చేసేందుకు ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉన్నత విద్యావంతునికి మరో అవకాశం దక్కింది.. ఇడుపులపాయలో శనివారం సీఎం జగన్ రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పోటీ చేస్తున్నాడని ప్రకటించారు. అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చెందిన ప్రేమకుమారి, ఆత్మా రామిరెడ్డి 1973 జూన్ 6వ తేదీన జన్మించారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ అభ్యసించారు. ఈయనకు అన్నలు రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సతీమణి మనోరమ, కుమారుడు సాయి సిద్ధార్థరెడ్డి, కూతురు ఇందిరాప్రియదర్శిని ఉన్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీ ద్వారా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా రాప్తాడు నియోజకవర్గం నుండి పోటీచేసి తన సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి పరిటాల సునీతపై దాదాపు 1700 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయాడు. ఆయన 2012లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాప్తాడు నియో జకవర్గ వైసీపీ ఇంచార్జ్‌గా నియమితుడయ్యాడు. 2014లో వైసీపీ అభ్యర్థిగా రాప్తాడు నియోజకవర్గం నుండి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి పరిటాల సునీత చేతిలో 7754 ఓట్ల తేడాతో ఓడిపోయాడు. అనంతరం 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి పరిటాల సునీత పై 25,575 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నిక య్యాడు. 2019 ఎన్నికల్లో మరోసారి రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం రావడంతో ఆయన ఆనందానికి అవధులు లేవు. ఎట్టి పరిస్థితుల్లోనూ టీడీపీ అభ్యర్థి పరిటాల సునీత పై భారీ మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా భీముడు నాయక్

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నూతన ప్రిన్సిపల్‌గా భీముడు నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది పూలమాలలతో సన్మానించారు.

వైసీపీ ఉరవకొండ అభ్యర్థి వై.విశ్వేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉరవకొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థిగా వై.విశ్వేశ్వర్ రెడ్డిని ఆ పార్టీ అధిష్టానం శనివారం ఇడుపులపాయలో అధికారికంగా ప్రకటించింది. విశ్వేశ్వర్ రెడ్డి ఉరవకొండ నియోజకవర్గం నుంచి ఐదవ సారి బరిలో దిగనున్నారు. మొదటిగా 2004 సంవత్సరంలో సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిచి ఓడిపోయారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉండి ఓటమి చెందారు. 2014 సంవత్సరంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైయ స్సార్సీపి పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొం దారు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థిగా ఉంటూ ఓడిపోయారు 2024 సార్వత్రిక ఎన్నికలలో కూడా విశ్వేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థిగా ఐదవ సారి బరిలో కొనసాగ నున్నారు. నాలుగు సార్లు పోటీ చేసి కేవలం ఒకసారి మాత్రమే గెలుపొందారు. మూడుసార్లు కూడా టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ చేతిలో ఓటమి పాల య్యారు. 2024 అసెంబ్లీ ఎన్నికలలో కూడా వీరు మధ్యనే పోటీ కొనసాగనున్నది ఉరవకొండ నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలుపొందుతారో ఆ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోవడం ఆనవాయితీగా వస్తోంది.

ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: మండల పరిధిలోని టీ కుంట్లపల్లి పంచాయతీలో శనివారం మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు టిడిపి కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ హిట్ పథకాలను ప్రజలకు వివరిస్తూ టిడిపికి ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా కోరారు, ఈ సందర్భంగా పాల్గొన్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిపై టిడిపి నాయకులు కార్యకర్తలు పూల వర్షం కురిపించారు, ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, డ్రైవర్ అబ్లూ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి విరాళం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అమ్మ స్వచ్చంద సేవ సంస్థ నిర్వాహకులు తరిమెల రమణారెడ్డి దాదాపు రూ. 70 వేల విలువ చేసే మొబిలైజర్స్, ఆక్సిజన్ మాస్క్‌లను శనివారం ప్రభుత్వ సర్వజన సూపరిటెండెంట్ అడిషనల్ డి.యం.ఇ. డాక్టర్ కె.ఎస్.ఎస్ వెంకటేశ్వర రావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇవి ఉబ్బస వ్యాధితో బాధపడే వారికి ఉపయోగపడతాయి అన్నారు. అమ్మ స్వచ్ఛంద సంస్థకు సూపరింటెండెంట్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్.ఎం.వో డాక్టర్ వి.పద్మజ, డాక్టర్ జి. హేమలత పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన పథకం అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని గాంధీ కట్ట వద్ద గల నెహ్రూ పార్క్ లో సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో పీఎం విశ్వకర్మ యోజన పథకం ప్రవేశపెట్టింది. దీని ద్వారా దాదాపు 18 రంగాల వృత్తిదారు లకు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి పనిముట్లు పంపిణీ చేస్తామని చెప్పారు. చేతి వృత్తిదారుల ఉపాధి కొరకు లక్ష రూపాయల రుణాలు 5శాతం వడ్డీతో మంజూరు చేస్తామని పత్రికా ప్రకటనలో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఆర్భాటం చేసింది. పట్టణ, మండల ప్రాంతాల్లో అనేకమంది సచివాలయం వద్ద సిఎస్సి సెంటర్లో పేద, మధ్యతరగతి కుటుంబాలైనటువంటి చేతి వృత్తి దారులు అప్లై చేసుకున్నారు. గత నాలుగు నెలల కాలం నుండి ఇంత వరకు అప్లై చేసుకున్న వారికి మొబైల్ మెసేజ్లు గాని ట్రైనింగ్ సెంటర్ గాని ఏర్పాటు చేయకపోవడం విడ్డూరం అన్నారు. ఎన్నికల సమయంలో పేదలను మోసం చేయడమే తప్ప ఇది లేదన్నారు. ఇప్పుడు ఎలక్షన్ కోడ్ రావడంతో ఏ విధంగా అమలు చేస్తారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చేతి వృత్తిదారుల సంఘం నియోజకవర్గ కార్యదర్శి సాలవేముల సూరి, ఏఐటీయూసీ నాయకులు రమణ, ఉమా గౌడ్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. వేములపాడు వద్దనున్న కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శనివారం గౌరవ అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి చేతుల మీదుగా ఉచిత ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు కార్యక్రమంలో విలేకరుల సంఘం అధ్యక్షుడు ఫరూక్, ఆంధ్రజ్యోతి విలేకర్ సంజీవ నాయుడు, సాక్షి విలేఖరి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, హేమాద్రి నాయుడు, హుస్సేన్, శివ ప్రసాద్ కేజీబీవీ ప్రిన్సిపల్ నిర్మల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల పెళ్లికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - శింగనమల: మండల పరిధిలోనిఆనందరావు పేట గ్రామంలో నివాసంఉంటున్న నారాయణమ్మ జయరాం కుమారుడు హనుమంతు వివాహానికి రూపాయలు ఆర్థిక సహాయం చేసిన తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్ మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ టియన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వహకార్యదర్శి బండి పరుశురాం, యస్టీ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సాకే అనిల్ శింగనమల నియోజక వర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున, బెస్త సాధికార కమిటీ పార్లమెంట్ అధ్యక్షులు బెస్త అమర్ నాథ్, పాల్గొన్నారు.

పామిడి వైసీపీ నాయకులు సంబరాలు

విశాలాంధ్ర-పామిడి: పామిడి పట్టణంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి. అంబేద్కర్ విగ్రహానికి. పూలమాలలు వేసి నివాళులర్పించి అంబేద్కర్ కూడా నందు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నకి వైసిపి గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ మూడోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జానకిరామ్ రెడ్డి గుత్తి మాజి మార్కెట్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, జడ్పీటిసి శోభ మసూద్ రెడ్డి, టౌన్ కన్వీనర్ జో జో డి కుమార్, ఆర్ సి వెంకటరామిరెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి అబ్దుల్ జనా రెడ్డి, మైనార్టీ లీడర్లులు ఎర్ర గౌస్,సల్లుద్దీన్,రజాక్ బాయ్, అబ్బు సాలెహ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆమరణ నిరాహారదీక్ష చేసి అమరులైన పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేవని అన్నారు. మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడిచి అహింస ద్వారా రాష్ట్ర అవతరణ చేసిన మహనీయుడని అధ్యాపక బృందం కొనియాడారు. పొట్టి శ్రీరాములు యొక్క త్యాగాలను, గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ అస్రాఫ్అలి, ట్రిబుల్ ఈ శాఖాధిపతి సురేష్ బాబు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జగన్ దుష్ట పాలన అంతం కోసమే పొత్తు : జనసేన నాయకులు

విశాలాంధ్ర-కదిరి: రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అరాచకాలను అంతమొందించి సైకో జగన్ దుష్టపాలనకు వీడ్కోలు పలికేందుకు టిడిపి, జనసేన, బీజేపీ కలయిక రాష్ట్ర విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఎంతో అవసరమని జనసేన పార్టీ నాయకులు బైరవ ప్రసాద్ బ్లూ మూన్ శివ శంకర్ పేర్కొన్నారు. నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కందికుంట యశోదదేవిని కలిసి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల కురుక్షేత్రంలో జగనాసుర వధ జరగాలంటే ప్రతిఒక్కరూ పెద్ద మనసుతో కూటమికి అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. టిడిపి, జనసేన, బీజేపీ పార్టీల పొత్తు ఏపికి మేలు కలయికగా నిలుస్తుందని, ఈ కలయిక రాష్ట్రానికి శుభ సూచికమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన నాయకులు పాల్గొన్నారు.

సీఐఎన్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాలు

విశాలాంధ్ర-యాడికి: క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి ఏర్పాటుచేసిన సిఐఎన్ఆర్ ట్రస్ట్ ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాలు, మండల వ్యాప్తంగా అత్యంత ప్రజాధరణ పొందడంతో గ్రామస్తుల కోరిక మేరకు 24వ ఉచిత టైలరింగ్ శిక్షణ సెంటర్ ను శనివారం యాడికి మండలం పిన్నేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో టిడిపి మండల కన్వీనర్ గౌర్తి రుద్రమ నాయుడు ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణ, పిన్నేపల్లి బూత్ కన్వీనర్ సూర్యనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ఉప్పలపాడు మాజీ సర్పంచ్ రామకృష్ణ, మాజీ సింగల్ విండో అధ్యక్షులు నాగేశ్వర్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నరసింహులు, సూరి, రాధా, బాలచంద్ర, నీలకంఠారెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం చిన్న హెూతురులో శనివారం ఎన్నికల ప్రచారంలో వైస్సార్సీపీ ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందడుగు

విశాలాంధ్ర- ఆత్మకూరు: టిడిపి తోనే రాష్ట్రం అని రంగాల్లో ముందడుగు వేస్తుందని మండల ఇన్చార్జి ధర్మవరపు బాలాజీ అన్నారు. మండలంలోని తలుపూరు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు వచ్చే ఎన్నికల్లో పరిటాల సునీతను ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కన్వీనర్ బోయ శ్రీనివాసులు, నారాయణ స్వామి, వడ్డే నాగేంద్ర, బండి పరుశురాం, శశాంక్ చౌదరి, మాజీ జెడ్పీటిసి కుల్లాయప్ప, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లారెడ్డి, విశ్వనాథరెడ్డి, అశ్వర్థ రెడ్డి, నారాయణస్వామి దానకర్ణ ఎస్ వెంకట్రాంరెడ్డి, మాజీ కన్వీనర్లు మనోరంజని, కృష్ణమోహన్ చౌదరి, సూర్య నారాయణ, వెంకట నారాయణ, పిల్లల వేణు గోపాల్, ఆనందు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర -ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నా హెూబిలం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్య క్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయ మానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్ కుమార్, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం కొనకొండ్ల గ్రామంలో శనివారం ఎమ్మెల్సీ వై. శివరామ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. విడపనకల్ మండలం కడదర బెంచి గ్రామానికి చెందిన కెరీకేరి కొండారెడ్డి కి రూ 65,వేలు కొనకొండ్ల గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకటేశులుకి రూ 4, లక్షలు, కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామానికి చెందిన బోయనారాయణమ్మ కి రూ 50,వేలు వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామానికి చెందిన మంగే శ్రీనివాసులు కి రూ 36,వేలు విడపనకల్లు మండలం ఉండబండ గ్రామానికి చెందిన గుడిసి గంగమ్మకి రూ 50,వేలు కూడేరు మండలం ఉ దిరిపికొండ గ్రామానికి చెందిన పాటిల్ సుబ్బారెడ్డి కి రూ 85,వేలు ఉరవకొండ పట్టణానికి చెందిన బోయ రామాంజనమ్మకి రూ 22,వేలు కూడేరు మండలం మరుట్ల - 2 గ్రామానికి చెందిన జూటూరు లక్ష్మీ కి రూ 15,వేలు గుంతకల్లు మండలం పాత గుంతకల్లుకు చెందిన చెట్నేపల్లి జశ్రితకి రూ 40,వేలు ఉరవకొండ మండలం షేక్షాన్ పల్లి గ్రామానికి చెందిన పార్వతీ కి రూ 19,వేలు ఉరవకొండ పట్టణం పాతపేటకు చెందిన దండా విశాలాక్షి కి రూ 30,వేలు కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామానికి చెందిన పార్టీ నిశాంత్ రెడ్డికి రూ 35,వేలు చెక్కులు పంపిణీ చేశారు.